యాజులు చేసిన మొట్టమొదటి పని ఆ మూడుగదుల్లో ఒక గదిని తన ఆఫీసురూంగా ప్రత్యేకించి ఉంచేసుకోడం. 'ఎంతెంత పెద్దవాళ్ళైనా యిక్కడికి వస్తారు. నెలనెలా మీటింగులు జరుగుతాయి. ఓ నాలుగు మంచికుర్చీలయినా లేకపోతే యెలా?' అని రెండొందల ఏభై పెట్టి రోజ్ వుడ్ ఫర్నిచరు తెప్పించాడు. ఒక సీలింగ్ ఫేన్ వేయించాడు. టేబిల్ ఫేన్ ఒకటీ, ఖరీదైన కర్టెన్లు తెప్పించాడు. ఒకడజను కప్పులూ, సాసర్లూ, అరడజను లతలుగల గాజుగ్లాసులూ ... ఒక కమిటి, ప్రజాధనం సద్వినియోగంచేసేటప్పుడు వెనకా ముందూ దేనికి?

సెలవు తీసుకున్న ఆఖరు రోజున తప్ప రంగనాథం గార్ని యెవరూ రిక్షామీద చూడలేదు: 'ఆయనయితే పోతులాంటి మనిషి. మనిషికి పోతుతనం దేన్నిబట్టి వస్తుందనుకున్నారు? డబ్బునిబట్టి – నెలకి ఆరొందలు పించనువస్తే నేనూ ఆడుదును యింతకన్న నాటకాలు! నలుగురూ బలవంతపెడితే కాదనలేక ఒప్పుకున్నానుగాని ఇంత పూచీతోకూడిన పనిచెయ్యడానికి నాకేం సత్తువ వుందని. రానూ, పోనూ రిక్షా వుంటేగాని నా వల్లవౌనా?' అని యాజులు భూమ్మీద కాలు పెట్టడం మానుకున్నాడు.

'ఏదో పెద్ద పొడిచేశాం అనుకోడం తప్ప — స్టాఫ్ మెంబర్సు కష్టం సుఖం చూసిం దెవరు. వీళ్ళకి ఒకటి యింగ్లీషూ, ఒకటి తెలుగూ, రెండు దినపత్రికలు వుండాలి. వారపత్రికలు నాలుగు వుంటేగాని తీరిక సమయంలో వీళ్ళంకే

రింటిదగ్గిర వుండవలసిందే. ఆ నిర్భాగ్యుడికి కనీసం రోజుకి పన్నెండుగంటలు పనివుంటుంది. మిగిలిన యిద్దర్లో ఒకడు ఆయన బజారు పనిమీదగాని, ఆయనవెనకాల సైకిలుగాని తిరుగుతూ వుండాలి. ఇక పాలసరఫరా కేంద్రం పితికించు కొచ్చిన మొదటిరకం చిక్కటిపాలు రాజులుగారు స్వయంగా ముందు రుచిచూస్తారు దానికని కొన్న సైకిలూ. నియమించిన గొల్లవాళ్లూ వాళ్ళెలా వుంటారో ఎవరూ చూసినపాపాన పోలేదు. వారంరోజులు దాటేకగాని పత్రికలు యెలా వుంటాయో రాజులుగారింటినుంచి ఊడిపడవు. పోసి చేసిన దానికి మెప్పేమయినా వుందా అంటే ఆయనకి పనికన్న ప్రాపకమూ, శ్రమించడంకన్న ఆశ్రయించడమూ యెక్కువ యిష్టం.

“రంగనాథంగారు మొట్టమొదట సెక్రటరీగా పనిచేశారు. తర్వాత ప్రెసిడెంటుగా చేసినా సెక్రటరీ పనంతా యేళ్ళ తరబడి చూసేవారు. వేరే సెక్రటరీ అవసరమే లేదని అనే ట్టు చేశారు. యిప్పుడాయన రిజైన్ చేశాక సెక్రటరీ తప్ప లేదు. సెక్రటరీ ‘ఆనరరీ పోస్టు’ కాక ‘పెయిడ్ పోస్టు’ అని యెప్పుడైతే నిర్ణయించబడిందో రాజులుగారి ప్రజాసేవా తత్పరత పొంగి పొర్లింది. తక్కిన రాబళ్లు అలా వుండగా నెల నెలా నూరు కరుసులు మింగుతున్నాడు. అదీ చాలలేదా ?”

రాజులుగార్ని స్టాఫ్ అంతా మనసా అసహ్యించు కున్నారు. అయితేనేం ? ఎలాంటివాళ్ళకి అలాంటి దన్ను ఉండకపోలేదు. అందరికీ సరిపడా ఆయనకి రంగభాగ్యం వున్నాడు.

మీరు కాబట్టి రక్తానికి రక్తం ధారపోస్తున్నారు... శ్రమ ఎక్కువా, ప్రతిఫలం తక్కువా అయితే, ఎవరుమాత్రం యెన్నాళ్ళని చెయ్యగలరు!" అని పురెక్కించాడు. ఆరోజు మొదలు యాజులు మరీ మారాంచెయ్యడం ప్రారంభించాడు. ప్రతిరోజూ అదేపాట మొదలెట్టేడు.

"ఈ రేషనింగ్ మొదలెట్టాక నాబాధ్యత మరీ ఎక్కువై పోయింది. వూరంతా ఈస్టోర్సుదగ్గిరే వుంటోంది. దగ్గరుండి సరుకు బట్వాడా చేయించేసరికి నా తలప్రాణం తోక్కి వస్తోంది. తగిన పారితోషికమాఏమైనానా? ఈ అరువు చాకిరీనావల్లకాదు ఈబండచాకిరీ నేను చెయ్యలేనుబాబూ."

"ఎందుకూ నాకేం గిట్టుబాటు అవడంలేదు. ఈవారం అయే మీటింగులో ఇదేదో తేల్చేస్తాను' అని ఒకరోజు యాజులుగారు యథాప్రకారంగా గంతులు వేస్తూంటే గోవిందమూర్తి పుసుక్కున నవ్వేశాడు.

'మతీ సుతీ లేకుండా ఆ నవ్వెందుకూ... ఈసారి ఏం జరుగుతుందో చూద్దువుగాని... రాజీనామాపత్రం తయ్యారు చెయ్యవోయ్ రంగభాష్యం.'

'పెద్దలు... మీరలా తొందరపడకూడదు ... మీరు కూడా లేకపోతే ఈ ప్రజాసంస్థ యేంగాను?' అన్నాడు గోవిందమూర్తి వెటకారంగా. కాని అందులో వెటకారం ఆ క్షణమందు అహంకారంతో నిండిపోయిన యాజులుకేమీ ధ్వనించలేదు. పైగా ఇన్నాళ్ళకైనా గోవిందమూర్తి తన తరఫున ఒక మాటాట్టం చిత్రమైనా అసత్యమనిపించలేదు. ఈ అవకాశంవదిలిపెట్టకూడదని యాజులుఅనుకున్నాడు.

గతి వేయించారు. అదికూడా యాజులు యేర్పాటే. ప్రజా హిత సంబంధమైన మీటింగులుకనుక కమిటీ మీటింగులకి రాడానికి 'దొర'లకి అట్టే తీరుబడివుండదు. మీటింగు చివరి దాకా వుండడానికి మరి అవతలి రాచకార్యాలో... అందుకని 'మీరంతా యెలాగంటే అలాగే... మినిట్సు సంతకంపెడితే చాలుగా? అని వెళ్ళిపోతారు. ఆఖరికి యాజులూ, గోవింద మూర్తి అతనిస్నేహితులు మరో ముగురూ మిగిలారు. రంగ భాష్యం కూడా అక్కడ లేకపోలేదుగాని అతను మెంబరు కాదు

'ఇంక ఆలస్యం యెందుకు, కోరమ్వుందిగదా! తీర్మా నం తీసుకొచ్చి ఆమోదింప చేద్దామా?' అన్నాడు యాజులు రహస్యంగా.

'చిత్తం' అన్నాడు గోవిందమూర్తి గుంభనగా. ఒక పొడిదగ్గు దగ్గి యాజులు తను రాసుకొచ్చింది యిలా చది వాడు.

'సోదర మణులారా! సోదరీ రమణులారా! ఈనాడు అమూల్యమైన ప్రజాసేవనుండి వైదొలగుతున్నందుకు నాకు చాలా దుర్భరంగావుంది. కోఆపరేటివ్ స్టోర్సు సెక్రటరీ పదవి నుండి విరమించడానికి నేను నిశ్చయించానని చెప్పడానికి విచారంగావుంది. ఏం చెయ్యను? ఏదో యీడ్చుకొచ్చాను గాని రంగనాథంగారిలాంటి సంఘ సేవకులముందు నే నెంత నా బతుకెంత? నే నా దుర్బలుడను. కాగా నిర్ధనుడను. నన్ను క్షమించి విశ్రాంతి యిప్పించవలసిందిగా కమిటీవారికి వినయ

